# కర్నూలు | నంద్యాల వార్త

24 జనవరి, 2025 శుక్రవారం పేజీలు 4


## ఇవేమి సమావేశాలురా.. బాబు..!

**: వచ్చామా వెళ్ళామా అన్నరీతిలో అధికారులు**
**: ప్రజాసమస్యలు వద్దు..సమావేశాలకు రావడం వెళ్లడమే**




**ప్యాపిలి జనవరి23(ప్రభాతవార్త):** ప్రజా సమస్యలను చర్చించి పరిష్కరించడం కోసం నిర్వహిస్తున్న మండల సర్వసభ్య సమావేశాలు మొక్కుబడిగా మారాయి. వచ్చామా వెళ్ళామా అన్నరీతిలోనే అధికారులు సమావేశాలను నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారు. ప్రతి మూడు నెలల కోకసారి జరిగే సమావేశాలు కూడ మొక్కుబడిగా జరుగుతున్నాయి. గ్రామాల నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజా ప్రతినిధులు కూడ సమస్యలను ప్రస్తావించ కుండ సమావేశంలో కుర్చీలకే పరిమితమ వుతున్నారు. అధికారులయితే ఏకంగా ఊకదంపుడు ఉపన్యాసాలిచ్చి ముగిస్తున్నారు. సమస్యలను పరిష్కరించలేని సర్వసభ్య సమావేశాలెందుకని ప్రజలు మండి పడుతున్నారు. ప్యాపిలి మండల పరిషత్ సమావేశ భవనంలో గురువారం మండల సర్వసభ్య సమావేశాన్ని మొక్కుబడిగా అధికారులు నిర్వహించారు. సమావేశానికి 11 గంటలకు రావడం మధ్యాహ్నం రెండు గంటలకు భోజనం చేసి వెళ్లడమే పనిగా పెట్టుకున్నారని ప్రజలు చమత్కరిస్తున్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాల అమలులో లోపాలు, గ్రామాలలో నెలకోన్న సమస్యలను పరిష్కరించాల్సి న సంబంధిత శాఖల అధికారులు కూడ మౌనం వహిస్తున్నారు. ఉన్నతాధికారులకు సైతం సమావేశాన్ని ఎప్పుడెప్పుడు ముగించుకుని వెళ్ళుదామా అన్న ధ్యాస తప్ప సమస్యల పరిష్కారించా లనే ఆలోచనలు లేకపోవడం శోచనీయం. మండలంలో అనేక గ్రామాలలో రైతులు భూసమస్యలను ఎదుర్కోంటున్నప్పటికి పరిష్కరించకుండ సమావేశాలు నిర్వహించడం ఏమిటని ప్రజలు నిలదీస్తున్నారు. చిన్నచిన్న సమస్యలను పరిష్కరించలేని నిర్వహించే సమావేశాలకు ఖర్చులు దండగేనని చమత్కరిస్తున్నారు. వచ్చామా వెళ్ళామా అన్నరీతిలో నిర్వహించే మండల సర్వసభ్య సమావేశాలను చూసి ఇవేమి సమావేశాలురా బాబు అని ప్రజలు ముక్కున వేలు వేసుకుంటున్నారు. మండల సర్వసభ్య సమావేశంలో జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి, ఎమ్పిపి గోకులలక్ష్మి, ఎమ్పిడివో శ్రీనివాసులు, తాహసిల్దార్ భారతి, ఎమ్పిటిసిలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గోన్నారు.

## విద్యార్థులు ఉన్నత వ్యక్తిత్వంతో ఉత్తమ వ్యక్తులుగా తయారుకావాలి

**– ఎమ్మెల్యేలు బొగ్గుల దస్తగిరి, గౌరుచరితారెడ్డి, గిత్తా జయసూర్య**

**కర్నూలు విద్య, జనవరి 23, ప్రభాతవార్త:** విద్యార్థులు ఉన్నత వ్యక్తిత్వంతో ఉత్తమ వ్యక్తులుగా తయారుకావాలని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. గురువారం రాయలసీమ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సులర్ ఆచార్య ఎన్‌టికే నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో స్పెక్ట్రమ్ పబ్లికేషన్స్ హైదరాబాద్ అధినేత ఎస్ మోహన్‌నాయుడు ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉపయోగపడే రూ.7 లక్షల విలువైన పుస్తకాలను యూనివర్శిటి లైబ్రరీకి బహుకరించినట్లు ఆచార్య ఎన్‌టికే నాయక్ తెలిపారు. 10 మంది విద్యార్థులకు రూ.3 లక్షల విలువైన పుస్తకాలను వ్యక్తిగతంగా అందించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమానికి పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్యలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా విశ్వవిద్యాలయంలో పుస్తకాల పంపిణి కార్యక్రమం చేపట్టిన స్పెక్ట్రమ్ పబ్లికేషన్ యాజమాన్యాన్ని ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి ప్రశంసించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ తల్లిదండ్రులతో పాటు విశ్వవిద్యాలయాలకు పేరు తెచ్చే విధంగా విద్యార్థులు నడుచుకోవాలన్నారు. వీసి అదేశాల మేరకు ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి అతిథులుగా జాతీయ సేవా పథకం అధ్వర్యంలో వర్శిటి లైబ్రరీ ఎదుట మొక్కలు నాటారు. కార్యక్రమంలో వర్శిటి బోధనా సిబ్బందితో పాటు బోధనేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## లక్ష్యాల సాధనకు.. 20 సూత్రాలు..!

- వికసిత భారత్, స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలు
- పేదరిక నిర్మూలనకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పని చేస్తున్నాయి
- వికసిత కర్నూలు గా తీర్చిదిద్దేందుకు అధికారులు దృష్టి పెట్టాలి
- 20 సూత్రాల కార్యక్రమం ఛైర్మన్ లంకా దినకర్




**కర్నూలు, జనవరి 23, ప్రభాతవార్త :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంకల్పించిన వికసిత భారత్, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో అమలు చేస్తున్న స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాల సాధనలో 20 సూత్రాల కార్యక్రమం భాగస్వామ్యం వహిస్తుందని 20 సూత్రాల కార్యక్రమం ఛైర్మన్ లంకా దినకర్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో కేంద్ర ప్రాయోజిత పథకాలు మరియు ప్రాజెక్టుల అమలుపై 20 సూత్రాల కార్యక్రమం ఛైర్మన్ లంక దినకర్ జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు..సమీక్షలో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 20 సూత్రాల పథకం ఛైర్మన్ ఉపాధిహామీ, జల్ జీవన్ మిషన్, పి ఎం జి ఎస్ వై, పి ఎం ఏ వై, టిడ్కో, అమృత్, పీఎం సూర్యఘర్,పిఎం కిసాన్,పిఎం స్వానిధి, నేషనల్ గోకుల్ మిషన్, తదితర పథకాల అమలును లోతుగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వికసిత్ భారత్ లక్ష్యంగా 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశంగా తీర్చిదిద్దేందుకు సంకల్పించార న్నారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా స్వర్ణాంధ్ర సాధన 2047 లక్ష్యంగా ఒక విజన్ తో పనిచేస్తున్నారన్నారు.. వికసిత్ భారత్ లో స్వర్ణాంధ్రను భాగ్యస్వామ్యం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వ పథకాలు, ప్రాజెక్టులు, రాష్ట్రంలో అమలవుతున్న వివిధ పథకాల ద్వారా ప్రజల జీవన ప్రమాణాల పెంపు, పేదరిక నిర్మూలనే లక్ష్యంగా, అభివృద్దే తారక మంత్రంగా ఒక కార్యాచరణతో ముందుకు వెళ్తున్నారన్నారు.. అభివృద్ధి, సంక్షేమం రెండింటిని సమానంగా తీసుకుంటో ఒక స్ఫూర్తితో పని చేస్తున్నారని, 20 సూత్రాల కార్యక్రమం ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం తో పని చేస్తుందని ఛైర్మన్ తెలిపారు.. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాధనలో అధికారుల పాత్ర చాలా కీలకమన్నారు... వాస్తవాలు తెలిస్తేనే, పథకాల అమలు సక్రమంగా జరిగే అవకాశం ఉందని, సమీక్షలో పూర్తి వివరాలు తెలియచేయాలని ఛైర్మన్ అధికారులను కోరారు.. అంతిమంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ధ్యేయంగా సమిష్టిగా పనిచేద్దామని ఛైర్మన్ పేర్కొన్నారు..వికసిత కర్నూలు గా తీర్చిదిద్దేందుకు అధికారులు దృష్టి పెట్టాలని సూచించారు.మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం అమలులో భాగంగా నిర్దేశించిన లక్ష్యాల మేరకు పేదలకు పనులు కల్పించాలని ఛైర్మన్ అధికారులను ఆదేశించారు.. ప్రతి ఇంటికీ సురక్షితమైన మంచి నీరు అందించాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని ఛైర్మన్ పేర్కొన్నారు..జల్ జీవన్ మిషన్ కి సంబంధించి రాష్ట్రంలో గత ఐదేళ్లలో అస్తవ్యస్తంగా పనులు జరిగాయన్నారు. ..ఫంక్షనల్ హౌస్ హోల్డ్ ట్యాప్ కనెక్షన్లకు సంబంధించి డ్యాష్ బోర్డు లో నేషనల్ యావరేజ్ 16.7 శాతం ఉండగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యావరేజ్ 32 శాతం ఉన్నట్లు చూపించారన్నారు..పనులు పూర్తి కాకపోయినా పూర్తి అయినట్లు డ్యాష్ బోర్డు లో చూపించారని , ఈ అంశంలో ఎంక్వైరీ జరగాలన్నారు..ప్రాజెక్ట్ వ్యయం 26 వేల కోట్ల నుండి 70 కోట్లకు ఎందుకు వచ్చింది అని ఛైర్మన్ ప్రశ్నించారు.. పనులు ఏమాత్రం పూర్తి చేయకుండా పనులు పూర్తి చేసినట్లు, కేవలం ట్యాప్ లను బిగించి, పనులు పూర్తి చేసినట్లు చూపించారన్నారు.. 3, 45,790 హౌస్ హోల్డ్స్ కి గాను 1,96,658 ఇళ్లు పూర్తి చేశారని చెప్తున్నారని, ఏపి నియోజకవర్గాల్లో ట్యాప్ కనెక్షన్లు ఇచ్చారని వివరాలు ఇస్తే వెళ్లి చెక్ చేసి వాటి ద్వారా నీళ్లు వస్తున్నాయో లేదా అని పరిశీలిస్తామన్నారు.. కేవలం ట్యాప్ లు బిగిస్తే పనులు పూర్తయినట్లు కాదని ఛైర్మన్ పేర్కొన్నారు.. 100 శాతం ప్రతి ఇంటికి నీరు సరఫరా అయ్యే విధంగా అసెస్మెంట్ జరగాలన్నారు.. గతంలో జరిగిన తప్పులు పునరావృతం కాకుండా జల్జీవన్ మిషన్ ను విజయవంతంగా పూర్తి చేయాలని ఛైర్మన్ అధికారులనుఆదేశించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజనలో భాగంగా 53 వేల 248 ఇళ్ళు శాంక్షన్ చేసి 38 వేల 996 ఇళ్ళు గ్రౌండ్ చేసి 21 వేల 207 ఇళ్ళు పూర్తి చేశారని వివరాలను ఇచ్చారని, ఇందులో ఎంతమంది లబ్ధిదారులు ఇంట్లో నివసిస్తు నారని ఛైర్మన్ హౌసింగ్ పిడి ని ప్రశ్నించారు.. నివాసయోగ్యంగా ఉంటేనే ఇళ్ళు పూర్తయినట్లు పరిగణలోకి వస్తుందని ఛైర్మన్ స్పష్టం చేశారు. టిడ్కో ఇళ్లకు సంబంధించిన లబ్ధిదారులు ఇళ్లు మంజూరు అయి కూడా, ఇళ్ళ లోకి చేరక, ఇంటి అద్దెతోపాటు బ్యాంక్ ఇన్స్టాల్మెంట్ కట్టుకుంటూ చాలా ఇబ్బందులు పడుతున్నారని ఛైర్మన్ తెలిపారు. ముఖ్యంగా అక్కడ ఉండే లబ్ధిదారులకు రవాణా సదుపాయం ఉందా దగ్గరలో పాఠశాల, వైద్యశాల ఉందా ? అనే విషయాలను కూడా పరిశీలించి ఏర్పాటు చేయాలని ఛైర్మన్ అధికారులను ఆదేశించారు. సమావేశానికి హాజరైన పాణ్యం శాసనసభ్యులు గౌరు చరితారెడ్డి, పత్తికొండ శాసనసభ్యులు కెఈ. శ్యామ్ బాబు, కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి, ఆదోని శాసనసభ్యులు డా.పార్ధసారథి, మంత్రాలయం ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

## బెస్ట్ ఎలెక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డుకు.. ఎంపికయిన జిల్లా కలెక్టర్

**కర్నూలు, జనవరి 23, ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా కు 2024 సంవత్సరానికి బెస్ట్ ఎలెక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డ్ లభించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయి.గత ఏడాది బాపట్ల కలెక్టర్ గా 2024 సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు ఎన్నికల కమిషన్ బెస్ట్ ఎలెక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డ్ కు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ను ఎంపిక చేసింది.. ఓటర్ల జాబితా తయారీ, ఓటర్ల జాబితా తయారీకి పలు సూచనలు, నూతన ఓటర్లను చేర్పించడం, అనర్హులను తొలగించడం, ఓటరు జాబితాలో అభ్యంతరాలను పరిష్కరించడం, ఎన్నికలను సజావుగా నిర్వహించడం తదితర అంశాలను దృష్టిలో పెట్టుకుని ఆ అవార్డుకు కలెక్టర్ ను ఎంపిక చేయడం జరిగింది. ఈ నెల 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరుగనున్న కార్యక్రమంలో కలెక్టర్ పి.రంజిత్ బాషా ఈ అవార్డును స్వీకరిస్తారు.



## నెల నెలా మామ్ముళ్లు ఇస్తున్నా.. నాకేం భయం..!

- డాబాల్లో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు
- పట్టించుకోని ఎక్సైజ్, పోలీస్ అధికారులు
- ఆహారభద్రత తనిఖీ అధికారుల జాడేది

**నెల నెలా ఎక్సైజ్ మరియు పోలీస్ అధికారులకు మామ్ముళ్లు ఇస్తున్నా నాకేమి భయమంటూ.. ఓ డాబా నిర్వాహకుడు యథేచ్ఛగా మద్యం అమ్మకాలు చేయడంతోపాటు రోజుల తరబడి ఫ్రిజ్‌లో బిర్యాని ఫుడ్ ఐటమ్స్ మద్యం ప్రియులకు అంటగడుతూ ప్రజలను నిలువు దోపిడి చేస్తున్న వైనం. వివరాల్లోకి వెళితే..**



**ఆలూరు రూరల్, జనవరి23, ప్రభాతవార్త:** ఆలూరు పట్టణంలో కర్నూలు రోడ్డులోని నందిని గార్డెన్ డాబా నందు అవినీతి, అక్రమాల పై వార్త అందిస్తున్న ప్రత్యేక కథనం. కూటమి ప్రభుత్వం అధికాంలోకి వచ్చిన తరువాత మద్యం ధరలు తగ్గిస్తామని, పాతబ్రాండ్లు అందుబాటులోకి తెస్తామని ప్రగల్భాలు పలికిన నేతలు ప్రస్తుతం ధనార్జనే ధ్యేయంగా ప్రజలను నిలువునా ముంచుతూ దోపిడికి పాల్పడుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఆలూరు మండల ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. అంతేకాక మద్యం దుకాణాల నుండి ఎవరైనా బెల్ట్ షాప్‌లకు మద్యం సరఫరా చేస్తే ఆ షాప్ పై మొదటిసారి జరిమానా విధిస్తామని అదే రెండవసారి పట్టుబడితే ఆ షాప్ యొక్క లైసెన్స్ రద్దు చేస్తామని సాక్ష్యాత్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక వైపు చెబుతున్నా ఆలూరు పట్టణంలో మాత్రం మద్యంషాప్‌ల ద్వారా బెల్ట్‌షాప్‌లకు మద్యం ఏరులైపారుతున్నా పట్టించుకోకపోవడంతో సదరు అధికారుల అలసత్వానికి నిదర్శనమని పేర్కొంటున్నారు. పట్టణంలో ఒక షాప్ నుండి నిత్యం సదరు డాబా యజమాని వైన్‌షాప్ నుండి బహిరంగంగా మద్యం స్టేషన్ ముందు నుండి తీసుకువెలుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. అయితే ఈ డాబా బయట ఫ్యామిలీ రెస్టారెంట్ అని బోర్డు ఏర్పాటుచేసి లోపల మాత్రం మద్యం విక్రయాలు చేస్తూ మద్యం బాబులు కూర్చొని తాగేందుకు సిట్టింగ్ రూములు ఏర్పాటుచేయడంతో బార్ అండ్ రెస్టారెంట్‌ను తలపిస్తుంది. కాగా ఈ డాబాలో మందుబాబులు తాగుతున్న మద్యం వైన్‌షాప్‌ల్లో ధర కన్నా బాటిల్ పై రూ.50లు అధికంగా వసూళ్లు చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే హైవేలో ప్రయాణించే కొందరు ఫ్యామిలీ వారు సదరు డాబాలో భోజనం చేసేందుకు వెళ్లితే అక్కడ మద్యం సేవిస్తూ ఉన్న వ్యక్తులు కనపడుతుండడంతో వారు అవాక్కై వెనుదిరిగి వెళ్లిపోతున్నారు. ఇంత జరుగుతున్నా సదరు డాబా యజమాని ఎవరైనా అడిగితే నేను నెల నెలా మామ్ముళ్లు ఎక్సైజ్ మరియు పోలీస్ అధికారులకు ఇస్తున్నానని బహిరంగంగా చెబుతుండడం విశేషం. ఇంత తతాంగం జరుగుతున్నా ఇటు ఫుడ్‌కు సంబంధించిన అధికారులుకాని, ఎక్సైజ్ మరియు పోలీస్ అధికారులుకాని అటువైపు కన్నెత్తి చూడకపోవడం విమర్శలకు తావిస్తుంది.

## సుండిపెంటలో నూతన సిమెంటు రోడ్లు ప్రారబించిన.. ఏమ్మేల్యే బుడ్డా

**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి23, ప్రభాతవార్త** నంద్యాల జిల్లా శ్రీశైలం నియేజకవర్గం, శ్రీశైలం మండలం సుండిపెంట గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాది పథకం క్రింద రూ.3.20కోట్ల నిధులతో గ్రామంలోని అయా ప్రాంతాల్లో నూతనంగా వేసిన సిమెంటు రోడ్లను శ్రీశైలం నియేజకవర్గం ఏమేల్యే బుడ్డారాజశేఖర్‌రెడ్డి ప్రారంబించారు. ముందుగా కాలనీ వాసులు ఏమ్యేల్యేకు పూలమాలలతో ఘనస్వాగతం పలికారు.తదుపరి సంప్రదాయ బద్దంగా పూజాదికాలు నిర్వహించి, కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు.తదుపరి ఏమ్మేల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏపిలో మారుమూల గ్రామాలకు సైతం నూతన రోడ్లను వేసేందుకు ఏపి




ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్‌కల్యాణ్,విద్యాశాఖ,ఐటి శాఖ మంత్రి నారాలోకేష్‌లు గ్రామలన్నింటికి సిమెంటు రోడ్లు,త్రాగునీరు వసతి,మౌలిక సధుపాయాలను కల్పించడం జరుగుతుందన్నారు.ఈ క్రమంలోనే నియేజవర్గంలో కూడా మౌలిక సదుపాయాల ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు.ప్రజల సమస్యలపై అందుబాటులో ఉండి పనిచేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నియేజకవర్గం బాద్యులు యుగంధర్‌రెడ్డి,శ్రీశైలం మండలం నాయకులు జంకె రామసుబ్బారెడ్డి, ఉమా, మల్లేష్,కాతారామిరెడ్డి,మైనార్టి నాయకులు రహంతుల్లా, నజీర్,జావేద్ తదితరులు పాల్గోనా న్నరు.

## నిబంధనలకు విరుద్దంగా.. జిసిడిఓ విచారణ..!?

- ఎందుకోసం..?ఎవరికోసం..? ఏమిటి లక్ష్యం..?
- విచారణలో త్రీ మ్యాన్ కమిటీ ఎక్కడ..?
- వార్డెన్‌ను వెనుకేసుకొచ్చిన జిసిడిఓ
- తప్పు తప్పే అంటున్న జిల్లా ఏపీసి


(ఫైల్‌ఫోటో)

**ప్రభుత్వ ఆదేశాల మేరకు స్కూల్ ప్రారంభంలోనే మద్దికెర ఏపి మోడల్ గర్ల్స్ హాస్టల్‌లో ఒక్క విద్యార్థిని హాజరు కాగా ఏకంగా విధులపై బాధ్యత మరిచి 70మంది విద్యార్థులు హాజరైనట్లు ఆన్‌లైన్ అటెండెన్స్ వేసి అవినీతి బయటపడి కర్నూలు జిసిడిఓ స్నేహలత విచారణకు వచ్చి తూతూమంత్రంగా విచారణ చేసి వార్డెన్‌ను వెనకేసుకురావడం ఏమిటని విద్యార్థి సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. గురువారం విద్యార్థి సంఘాల నాయకులు కొందరు విలేకర్లతో మాట్లాడుతూ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సంక్షేమ వసతి గృహాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యాబోధన అందించుటకు కృషి చేస్తున్న నేపథ్యంలో కొందరు అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ ధనాన్ని ప్రభుత్వ సొమ్మును స్వాహా చేసే పనిలో నిమగ్నమయ్యారు.**

**చిప్పగిరి(మద్దికెర), జనవరి 23, ప్రభాతవార్త:** ఎవరు అడగరు..ఎవరు చూడరు అనే సంకల్పంతో ఇలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ఉదాహరణకు మద్దికెర ఏపి మోడల్ గర్ల్స్ హాస్టల్‌లో ఒక్క విద్యార్థి హాజరైతే 70మందికి ఆన్‌లైన్ అటెండెన్స్ వేసిన సంఘటనే ఇందుకు నిదర్శనమని ఆరోపించారు. తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు తప్పు చేసిన వారిని చిన్న తప్పు అంటూ వెనకేసుకురావడం ఏమిటని ప్రశ్నించారు. చిన్న తప్పు ఎందుకోసం..ఎవరి కోసం.. ఎవరి స్వలాభం కోసం..చేస్తున్నారని అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ నిబంధనలు తూ.చా తప్పకుండ పాటించాల్సిన అధికారులు తూతూ మంత్రంగా విచారణ జరపడం ప్రజలందరు చూస్తున్నారన్నారు. అధికారి తప్పు చేస్తే చర్యలు తీసుకోవాల్సిన జిల్లా అధికారులు త్రీ మ్యాన్ కమిటీ ఏర్పాటు చేసి విచారణ చేయాల్సి ఉండగా నిబంధనలను తుంగలో తొక్కి ఏకంగా జిసిడిఓ స్నేహలత మాత్రమే విచారణ పేరుతో అలా వచ్చి ఇలా వెళ్లి చిన్న తప్పు అనడం సమంజసం కాదన్నారు. జిల్లా కలెక్టర్,జిల్లా విద్యాధికారి చొరవ చూపి కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మద్దికెర ఏపి మోడల్ గర్ల్స్ హాస్టల్‌లో జరుగుతున్న అవినీతిపై రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. ఒక్కరోజు 70మందికి హాజరు వేశారు ఇది బహిర్గతమైంది..ఇంకా తెలియకుండ ఎప్పుడెప్పుడు ఎన్నెన్ని అటెండెన్స్ వేశారు..ఎంత అవినీతి జరిగింది బయటపకుండా ఉంటే అంతే కదా అన్నారు. ఇది అధికారుల పనితీరు అని పేర్కొన్నారు. వార్డెన్ వెనుక ఎవరి హస్తముంది వార్డెన్ ఇంత ధైర్యంగా 70మంది హాజరైనట్లు ఎలా ఆన్‌లైన్ అటెండెన్స్ వేసింది దీని వెనుక ఎవరెవరి ప్రమేయం ఉంది ఎంతెంత ప్రమేయం ఉంది అనేది కూడా పూర్తి స్థాయిలో విచారణ చేయాలని పైఅధికారులను కోరుతున్నట్లు తెలిపారు. పూర్తిస్థాయిలో విచారణ జరపాలని తాత్కాలిక వార్డెన్‌తో పాటు వెనుక ఎవరెవరి పాత్ర ఎంతో ఉందో తేల్చకపోతే ప్రజాసంఘాలను కలుపుకొని అఖిలపక్షం ఆధ్వర్యంలో విద్యార్థి సంఘాలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్దఎత్తున ధర్నా,రాస్తారోకో నిరసన కార్యక్రమం కూడా చేస్తామన్నారు. కర్నూలు జిసిడిఓ నియామకం నిబంధనలకు విరుద్ధంగా నియమించినట్లు జిల్లాలో ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆదోని నెహ్రూ మెమోరియల్ మున్సిపల్ హైస్కూల్‌లో అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న వారిని ఏకంగా కర్నూలు జిల్లా జిసిడిఓగా ఇంచార్జ్‌గా ఇవ్వడం నిబంధనలకు విరుద్ధంగా ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. జిల్లాలో మహిళా హెడ్మాస్టర్లకు జిసిడిఓగా ప్రమోషన్ ఇవ్వాలి. మహిళా హెడ్మాస్టర్లు ఎవరు లేనిపక్షంలో దొరకని పక్షంలో స్కూల్ అసిస్టెంట్లకు అవకాశం ఇవ్వాలి. మొదటగా హైస్కూల్ వారికి ప్రాధాన్యత ఇవ్వాలి కానీ ఇవన్నీ పక్కనపెట్టి స్కూల్ అసిస్టెంట్‌కు జిసిడిఓగా ఇంచార్జ్ ప్రమోషన్ ఇవ్వడం పలు అనుమానాలకు దారి తీస్తుంది.

## మైనార్టీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల

**– రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**నంద్యాల, జనవరి 23, ప్రభాతవార్త ప్రతినిధిః** రాష్ట్రంలో మైనార్టీ విద్యార్థులకు 2024-25 సంవత్సరానికి ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద ట్యూషన్ ఫీజు చెల్లింపులకు రూ.40.22 కోట్ల మొత్తాన్ని విడుదల చేస్తు ప్రభుత్వం జీవో జారీచేసిందని రాష్ట్ర న్యాయ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. మైనార్టీ సంక్షేమ బడ్జెట్ అంచనాల్లో భాగంగా ప్రస్తుతం విద్యాసంవత్స ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద ఖర్చును తీర్చడానికి 2024-25 బడ్జెట్ ఎస్టిమెట్ నుండి త్రైమాసిక నియంత్రణను సడలించి బడ్జెట్ విడుదల చేయడం జరిగిందన్నారు. ముస్లీం మైనార్టీ విద్యార్థుల కోసం రూ.37.88 కోట్లు, క్రిస్టియన్ మైనార్టీ విద్యార్థుల కోసం2.34 కోట్లు, మొత్తం రూ.40.22 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా, క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ల ద్వారా అర్హులైన మైనార్టీ విద్యార్థులకు విడుదల చేయబడతాయన్నారు.



## బిజెపి ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి

**నంద్యాల, జనవరి 23, ప్రభాతవార్త ప్రతినిధిః** నంద్యాల బిజెపి కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోష్ జయంతిని నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా అభిరుచి మధు మాట్లాడుతూ బ్రిటిష్ వారిని మన దేశం నుంచి తరిమికొట్టడానికి సైనిక శక్తి ఇండియన్ నేషనల్ ఆర్మీని స్థాపించాడని కొనియాడారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు లక్ష్మీరెడ్డి,చంద్రశేఖర్, మధు, గోపాల్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అంబేద్కర్ కృషి వల్లనే చట్టసభలకు అందరూ వెళ్లగలుగుతున్నారు.

: ఆయన లేకుంటే మన వ్యవస్థలే లేవు
: అంబేద్కర్ సుభాష్ చంద్రబోస్ విగ్రహాలు ఆవిష్కరించడం నా అదృష్టం



**కోవెలకుంట్ల, జనవరి23, ప్రభాతవార్త**
మన రాజ్యాంగ నిర్మాణత డాక్టరు బాబాసాహెబ్ అంబేద్కరు కృషి పలితము వల్లనేడు చట్ట సభలకు అందరూ వెళ్లగలుగుతున్నారని అయన లేక పోయి ఉంటే మన వ్యవస్థలు లేవని అ త్యాగమూర్తుల విగ్రహాలు అవిస్కరించడము నా జన్మ దన్యమైందని రాష్ట్ర రోడ్డు భవనాలు పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి అన్నారు. గురువారము కోవెలకుంట్ల, కోవెలకుంట్ల పట్టణంలోని జమ్మలమడుగుచౌరస్తా వద్ద డాక్టరు బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని, అర్టిసి బస్టాండు వద్ద శుబాస్‌చంద్రబోస్, విగ్రహాలను అవిస్కరించారు. ఈసందనర్బముగా అయన మాట్లాడుతూఅంబేద్కర్ ఒక వ్యక్తిఅనే మహానుబావుడు లేకుండా మన రాజ్యాంగమే లేదని అయన పడ్డ కష్టం వల్లనే నేడు మనందరము శాంతి భద్రతల ఇతర వాటితో స్వేచ్ఛగా జీవిస్తున్నామని చెప్పారు. మనమంతా అంబేద్కర్ అడుగు జాడలో నడుస్తున్నామని చెప్పారు. మనము అన్ని విదానాలు, పద్దలు మన చట్టాలు అయన ప్రమ పలితమే అన్నారు. అలాంటి వ్యక్తి విగ్రహాన్ని అవిస్కరించడము తాను చేసుకున్న పూర్వజన్మ సుకృతమన్నారు. అలాగే నేటియువత నేతాజీని అదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని అయన అడుగు జాడల్లో నడుస్తూ దేశ రాష్ట్రాబివృద్ధికి పాటు పడాలని తమ వంతుఅండగా నిలబడాలని ప్రస్తుతము మన కోసం చంద్రబాబునాయుడు నిరంతము శ్రమిస్తున్నాడని చెప్పారు.యువతకుఉద్యోగ ఉపాది అవకాశాలు కల్పించాలనే ఏకైక లక్ష్యంతో పరిశ్రమలుతీసుకుని వచ్చేందుకు ముఖ్యమంత్రి నారాచవంద్రబాబునాయుడు అద్వర్యంలో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పట్టణాలతో సమానముగా గ్రామాల్లో కేడా మౌళిక వసతులు కల్పనతో సమగ్రాబివృద్ది జరిగితేనే ఈ రాష్ట్రం అబివృద్ధి పథములో ముందుకు సాగుతుందన్నారు. నేడ సంక్షమతో పాటు అబివృద్ధి రెండింటిని సమన్వయముతో ముందుకు తీసుకుని వెల్లుతున్నామాన్నారు. రాష్ట్రంలో సమాగ్రాబివృద్ధిజరుగాలంటే బలమైన ప్రభుత్వం ఉండాఇలనే అలోచనతనే అన్ని వర్గాల ప్రజలు ఏకమై నేడు కేఊటమి ప్రభుత్వానికి 164సీట్లు ఇచ్చి అఖండ విజయంతో అసెంబ్లీకి పంపారని చెప్పారు. నేడు ప్రదాని మేడీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యుటి సియం పవన్‌కళ్యాన్ అద్వర్యంలోఎన్నికల వేల ప్రజలకు ఇచ ఇచిన అన్ని హామీలను నేరవేర్చుకుంటూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహదాత డాక్టరు రామిరెడ్డి సర్పంచు మెట్ల సరళ, కరీంబాష, యస్ఎ గఫూర్, పెనుగొండ రాజశేఖరు, బివిప్రసాదరెడ్డి, సియం నాయకులు సుదాకరు, క్రిమద్దెల మురళీ, వాసగిరి నాగేంద్ర క్రిమద్దెల లక్ష్మినాగేంద్ర, బాలరాజు,బుచ్చన్న గజ్జల వుశేనయ్య, కటుబడి కుళాయి,లాయరు అంజనేయులు, లాయరు శ్రీకాంత్, వెంకటరమణారెడ్డి దనుంజయ్‌యాదవ్, గడ్డంనాగేశ్వరరెడ్డి గడ్డం అమరనాదరెడ్డి, గడ్డం రామకృష్ణారెడ్డి,డిఈఈ మదుసూదన్, ఎఈ చెంచయ్య, రాంమోహన్, యంపిడిఓ వరప్రసాదరావు, ఈఓపిర్డి ప్రకాశ్‌నాయకుడు, గువ్వల సుబ్బారెడ్డి, ఎపిలో చంద్రశేఖరు, సిఐ హనుమంతు నాయక్, యస్ఐలు భూపాల్, మల్లికార్జునరెడ్డి పార్టిమండల అద్యక్షులు అమడాల మద్దిలేటి, లింగాల నాయుడు శివశంఖరెడ్డి పెద్ద వుశేనయ్య, వల్లంపాడు జగదీశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి అధికారంలోకి రావడంలో మంత్రి నారా లోకేష్‌ది కీలకపాత్ర

: ఎమ్మెల్యే గిత్తా జయసూర్య

**నందికొట్కూరుటౌన్, జనవరి 23, ప్రభాతవార్త :**
తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి పార్టీల కూటమి రాష్ట్రంలో అధికారంలోకి రావడంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ది కీలకపాత్ర ఉందని నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. మండలంలోని అల్లూరు గ్రామంలో గురువారం మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు తెదేపా నాయకులు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, తెదేపా నాయకులు మాండ్ర లింగారెడ్డి, మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డిల అధ్వర్యంలో కేక్‌ను కట్ చేసి నాయకులు వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా హయాంలో జరిగిన తప్పులను ఎత్తిచూపడంలో నారా లోకేష్ ముందంజలో ఉన్నారన్నారు. వైసీపీ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా తెదేపా నాయకులపై దాడులు పెరగడంతో పాటు తప్పుడు కేసులు బనాయిస్తే తెదేపా కార్యకర్తలు మనోనిబ్బరం కోల్పోకుండా రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేసి వారికి భరోసా ఇచ్చారన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న వైసీపీకి గుణపాఠం చెప్పాలని, తెదేపా అధికారంలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి ప్రజలకు వివరిస్తూ ముందుకు కదిలారన్నారు. లోకేష్



పాదయాత్రలో అధికార వైసీపీ నుంచి ఎన్ని అడ్డంకులు సృష్టించినా వాటిన్నింటిని లెక్క చేయకుండా తన పాదయాత్రను కొనసాగించారన్నారు. ఎన్నికల సమయం లో మాట ఇచ్చిన ప్రకారంగా అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారన్నారు. ముఖ్యంగా ప్రజల సంక్షేమంతో పాటు పార్టీ కార్యకర్తల సంక్షేమం పట్ల కూడా నారా లోకేష్ దృష్టి సారించారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వీరం ప్రసాదరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రబ్బాని, కౌన్సిలర్లు జాకీర్‌బాష, భాస్కరరెడ్డి, మిడుతూరు మండల కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి, పలుచాని మహేశ్వరరెడ్డి, రజనీ కుమార్ రెడ్డి, ముర్తుజావలి, తదితరులు పాల్గొన్నారు.

## సుండిపెంట గ్రామాబివృద్ధిపై.. అధికారులతో సమీక్ష సమావేశం



**శ్రీశైలం ప్రాజెక్టు, జనవరి23, ప్రభాతవార్త**
శ్రీశైలం నియేజకవర్గం సుండిపెంట గ్రామాభివృద్ధిపై గురువారం నాడు శ్రీశైలం నియేజకవర్గం ఏమ్మెల్య్ బుడ్డారాజశేఖర్‌రెడ్డి అయా శాఖల అదికారులతో జలవిధ్యుత్ కేంద్రం అతిది గృహంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.కాలనీలో నెలకొని ఉన్నా సమస్యలపై ఆదికారులతో క్షేత్రస్థాయిలో అడిగితెలుసుకున్నారు.తదుపరి ఏమ్మెల్య్ మాట్లాడుతూ సుండిపెంట గ్రామాబివృద్ధిపై అయాశాఖల అధికారులందరు సమన్వయంతో పనిచేయాల్సి ఉందని అన్నారు. గ్రామంలో ఎక్కడైతే జలవనరులశాఖ భూమి అక్రమణలకు గురిఅవుతుందో వాటిని గుర్తించాలని తెలిపారు.కాలనీలో ప్రజలకు అవసరమైన త్రాగునీరు సరఫరా,వైద్యం సక్రమంగా అందే విధంగా పనిచేయలన్నారు.అందరు కలసి పనిచేస్తేనే గ్రామాభివృద్ధి జరుగుతుందన్నారు. స్థానిక మండల తహాశీల్దార్ శ్రీనివాసులు, జలవనరులశాఖ ఏఈఈ తంగరాజు,ప్రాజెక్టు వైద్యశాల వైద్యులు, ఏపిఎస్‌పిడిసిఎల్ ఏఈ,తదితర శాఖల అధికారులు, శ్రీశైలం నియేజవర్గం తేదేపా భాధ్యులు యుగంధర్‌రెడ్డి పాల్గోన్నారు.

## శ్రీశైలంలో పారిశుద్య స్వచ్ఛసేవా కార్యక్రమం




**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి23, ప్రభాతవార్త**
స్వచ్ఛ శ్రీశైలంలో బాగంగా పారిశుధ్య స్వచ్ఛసేవా కార్యక్రమంను గురువారంనాడు శ్రీశైలందేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావు ఆలయ గంగధర మండపం నుండి నందిగుడి వరకు ర్యాలిని నిర్వహించారు.స్వచ్ఛసేవా కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలిని నిర్వహించారు.క్షేత్రపరిదిలో అయా ప్రాంతాల్లో విస్తృత పారిశుధ్య చర్యలు చేపట్టారు.ఈ సందర్బంగా ఈఓ ఎం.శ్రీనివాస రావు మాట్లాడుతూ క్షేత్రంలోని పారిశుద య నిర్వహాణకు అందరు కూడా సహకరించాలని కొరారు.క్షేత్రంలో ప్రతి ఒక్కరు భాద్యతగా వ్యవహరించాలని కొరారు.పరిశుభ్రంగా ఉంటే మంచి ఆరోగ్యకర వాతవరణం నెలకొంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఈఓ ఆర్.రమణమ్మ,ఈఈ నరసింహరెడ్డి,పలువురు ఏఈఓలు, పర్యవేక్షకులు, పలు విభాగాల సిబ్బంది,శివసేవకులు పాల్గోన్నారు.

## వార్తా క్యాలెండర్ ఆవిష్కరణ



**కోడుమూరు, జనవరి 23, ప్రభాతవార్త ః**
ప్రముఖ వార్తా జాతీయ దిన పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం కోడుమూరు మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బొమ్మసాని భాగ్యరత్న ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి స్థానిక టీడీపీ నాయకులు మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు కె.హేమాద్రిరెడ్డి,మాజీ సర్పంచ్ కె.యి రాంబాబు,మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు కె.మధుసూదన్‌రెడ్డి,ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంద్రయ్యలు హజరయ్యారు. ఈ సందర్బంగా వారు మట్లాడారు. సమాజంలో ఫోర్తు పిల్లరుగా ఉన్న పాత్రికేయ రంగం ఎంతో మహోన్నతమైందన్నారు. నిత్యం ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ వార్త సేకరణ చేసి వాటిని సమాజానికి తెల్లరగానే పత్రికల్లో చూపించే వారి బాద్యతను గుర్తు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు గ్రామ పంచాయతీ కార ్యదర్శి అజయ్ భాస్కర్,శానిటేషన్ అధికారి వెంకటేశ్వర్లు,మాజీ ఎంపిటీసీ సభ్యులు లింగన్న,వాటర్ మెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యువగళం సారథి, మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**ఆదోని, జనవరి 23, ప్రభాతవార్త**
యువగళం సారథి,రాష్ట్ర విద్యా,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు టిడిపి మాజీ ఇంచార్ జ గుడిసె ఆది కృష్ణమ్మ నివాసంలో తెదేపా నాయకులు,కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ముందుగా తెదేపా నాయకులు,కార్యకర్తల సమక్షంలో కేక్‌ను కట్ చేసి అందరికి పంచిపెట్టారు. రాష్ట్రానికి సేవ చేయాలనే ఉద్దేశ్యంతో నారా లోకేష్ రాజకీయాల్లోకి వచ్చారన్నారు. టిడిపి కార్యకర్తల సంక్షేమానికి లోకేష్ విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. తెదేపా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేసి పార్టీ నాయకులు,కార్యకర్తలకు ధైర్యాన్ని ఇచ్చారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఏపికి భారీగా పెట్టుబడులు,పరిశ్రమలు వస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాఠకుల హృదయాలలో నిలిచిన వార్త



**గోనెగండ్ల జనవరి 23 ప్రభాతవార్త**
పాఠకుల హృదయాలలో చెరగని ముద్ర వేసుకొన్న జాతీయ తెలుగు దినపత్రిక గోనెగండ్ల మేజర్ గ్రామ సర్పంచ్ పి.హైమావతి,పంచాయతీ కార్యదర్శి సతీష్‌కుమార్,టీడీపీ నాయకులు భారతం రహంతుల్లా అన్నారు.గురువారం వార్త 2025 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను వారు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పి.హైమావతి,పంచాయతీ కార్యదర్శి సతీష్‌కుమార్,టీడీపీ నాయకులు భారతం రహంతుల్లా మాట్లాడుతూ ప్రజల సమస్యలపై వార్తలు రాసి వాటిని పరిష్కరించే దిశగా వార్త తీసుకేళ్తుందన్నారు.అక్షరం ఆయుధంగా నిజాలు నిర్భయంగా ప్రజల ముందుకు వార్త తీసుకొస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో గోనెగండ్ల వార్త విలేకరి ఎన్.ఎమ్‌డి.షఫిభాష,అనిల్ కుమార్,వలి పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో చిరస్థాయి వార్త.. పార్టీలకతీతంగా.. వార్త



**మిడుతూరు జనవరి 23 ప్రభాత వార్త:**
ప్రపంచంలో ఏ మూలన ఏ సంఘటన జరిగిన తెల్లవారి లోపు ప్రజల కళ్ళ ముందు ఉంచడంలో వార్త దినపత్రిక మేటి. ప్రజల గుండెల్లో చిరస్థాయి వార్త పార్టీలకు అతీతంగా వార్త అంటూ మండల టిడిపి కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన మిడుతూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణలో మండల టిడిపి కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి, కాతా రాముల రెడ్డిలు 2025 వార్త జాతీయ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ వార్తలను అర్థవంతంగా పాఠకులకు మెచ్చేలా అందిస్తుందన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ నిత్యం ప్రజా సమస్యలను విశ్లేషిస్తూ ప్రజలకు ఉపయోగపడేలా సమస్య పరిష్కారాలకు దిక్సూచిగా దిక్సూచిగా వార్త దినపత్రిక ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కొండా నారాయణ, జమాల్ బాషా,,ఇంతియాజ్, మోలా ,షావలి,అభీబ్ భాషా ,కాజా, రాజు ,నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర విజన్-2047 పుస్తకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే గిత్తజయసూర్య

**జూపాడుబంగ్లా, జనవరి 23, ప్రభాతవార్త**
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర విజన్-2047 పుస్తకాన్ని తహశీల్థార్ చంద్రశేఖర్ నాయక్ సమక్ష్యంలో అల్లూరు గ్రామంలోని ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గిత్తజయసూర్య గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ హనమంతు తదితరులు పాల్గొన్నారు.



## అక్షరమే ఆయుధంగా ప్రజల పక్షాన నిలుస్తున్న 'వార్త' దినపత్రిక..!



**ఆదోని, జనవరి 23, ప్రభాతవార్త**
వార్త తెలుగు జాతీయ దినపత్రిక అక్షరమే ఆయుధంగా వార్తలు రాస్తూ ప్రజల పక్షాన నిలుస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి,మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి,,డిఎస్పీ మర్రిపాటి హేమలత,టిడిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మలు అన్నారు. గురువారం ఆదోని డివిజన్ వార్త ఇంచార్ జ భీమా ఆద్వర్యంలో వార్త 2025నూతన క్యాలెండర్లను వారు వేర్వేరుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్త పత్రిక ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం,అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. ప్రతి అక్షరం ప్రజల పక్షాన నిలుస్తూ అంచెలంచెలుగా ఎదుగుతుందన్నారు. వార్త దినపత్రిక ప్రభుత్వానికి,ప్రజలకు మద్య వారధిలా నిలుస్తూ పత్రికా రంగంలో దూసుకుపోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్త అర్బన్ రిపోర్టర్ చంద్ర,లీగల్ రిపోర్టర్ రఘు,టౌన్ రిపోర్టర్ సుధాకర్,రూరల్ రిపోర్టర్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలుకు భారీగా తరలివెళ్లిన బిజెపి నాయకులు



**ఆదోని అర్బన్, జనవరి 23, ప్రభాతవార్త**
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కర్నూలు జిల్లాకు మొట్టమొదటిసారిగా 20సూత్రాల అమలు కమిటీ చైర్మన్ దినకర్ వస్తున్న సందర్భంగా ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి ఆదేశాల మేరకు బిజెపి నాయకులు బడాయి పంపాపతి,వెల్లాల మధుసూదన శర్మల ఆద్వర ్యంలో స్వాగతం పలకడంతో పాటుగా కర్నూలు జిల్లా సమీక్ష సమావేశంలో పాల్గొనుటకు భారీగా వాహనాలలో బిజెపి నాయకులు, కార్యకర్తలు తరలివె ళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు వెల్లాల లలితమ్మ, చిన్న,ఏవి సురేష్,సర్పంచ్‌లు ధణాపురం చంద్ర,చిన్న పెండేకల్లు చిలక జయరాం,నాగలాపురం వీరారెడ్డి,బిజెపి నాయకులు కల్లుపోతుల సురేష్, రంగన్న యాదవ్,నూర్జహాన్,పరుశురాం, నకులరాజు, చిరంజీవి, అయ్యప్ప, మాజీ ఎంపిటిసి గోనబావి గోవిందు,గోనబావి రాముడు తదితరులు వెళ్లారు.

## నిజాలను నిర్భయంగా రాస్తున్న వార్త జాతీయ దినపత్రిక

– ఆలూరు ఎస్ఐ దిలీప్‌కుమార్



**ఆలూరు, జనవరి 23, ప్రభాతవార్త :** రెండు తెలుగు రాష్ట్రాల్లో వార్త తెలుగు జాతీయ దినపత్రిక నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజల మన్ననలు పొందిందని ఆలూరు ఎస్ఐ దిలీప్‌కుమార్ అన్నారు. గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆలూరు నియోజకవర్గ వార్త ఆర్‌సి ఇంచార్జ్ విరుపాక్షి,రూరల్ రిపోర్టర్ బద్రి ఆద్వర్యంలో వార్త తెలుగు జాతీయ దినపత్రిక క్యాలెండర్లను ఎస్ఐ దిలీప్‌కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అక్రమాలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తెస్తూ అటు ప్రభుత్వానికి,ఇటు ప్రజలకు వారధిగా నిలుస్తూ నిజాలను నిర్భయంగా ప్రచురించే పత్రిక వార్త దినపత్రిక అని అన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం,అధికారుల దృష్టికి తీసుకెళ్తూ సమస్యల పరిష్కారానికి వార్త దినపత్రిక కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీలకు సంబంధం లేని ఏకైక దినపత్రిక 'వార్త'

– ఎస్ఐ నిరంజన్‌రెడ్డి



**పెద్దకడుబూరు, జనవరి 23, ప్రభాతవార్త**
రాష్ట్రంలో రాజకీయ పార్టీలకు సంబంధం లేకుండ వెలువడుతున్న ఏకైక దినపత్రిక 'వార్త' దినపత్రిక అని ప్రతి అక్షరం ప్రజల పక్షాన నిలుస్తూ అంచలంచెలుగా ఎదగడం అభినందనీయమని ఎస్ఐ నిరంజన్‌రెడ్డి అన్నారు. గురువారం పెద్దకడుబూరు మండల వార్త విలేకరి బొగ్గుల సోమన్న ఆద్వర్యంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పోలీస్ సిబ్బందితో కలిసి 2025 వార్త నూత క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దినపత్రికల్లో ఈనాడు,వార్త మాత్రమే కనిపించేవని నేడు మీడియా విస్తరించడంతో అనేక దినపత్రికలు,చానళ్లు రావడం జరిగిందన్నారు. విలేకర్లు నిష్పక్షపాతంగా వార్తలు రాయాలన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా ఎప్పటికప్పుడు సమాజం ముందు ఉంచుతూ ప్రజల మన్ననలు అందుకుంటున్న వార్త దినపత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శివరాములు,కానిస్టేబుల్ నాగరాజు, శ్రీరాములు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మంత్రి బి.సి.జనార్ధన్ రెడ్డి

**నంద్యాల, జనవరి 23, ప్రభాతవార్త ప్రతినిధిః**
మంత్రి హైదరాబాద్ నుంచి బనగానపల్లె వస్తు తమ్మరాజు పల్లె గాట్ సమీపం రోడ్డు ప్రమాదంలో గాయపడి రక్తపు గాయాలతో పడి ఉన్న మహిళను ఆసుపత్రికి చేర్చి ప్రాణాలను కాపాడిన మంత్రి బీసీ... స్వయంగా గాయపడిన మహిళను తన ఎస్కేట్ వాహనంలో ఎక్కించుకొని పాణ్యం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి కావలసిన వైద్య సేవలను అందించాలని వైద్యులకు సూచించిన మంత్రి బీసీ..



## తండ్రి అడుగుజాడల్లో నడుస్తు టిడిపికి దిక్సూచిగా మారిన నారా లోకేష్

**కర్నూలు హాస్పిటల్, జనవరి 23, ప్రభాతవార్తః**
తండ్రి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అడుగుజాడల్లో నడుస్తు తెలుగుదేశం పార్టీకి దిక్చూచిగా మారిన నారా లోకేష్ మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పి తిక్కారెడ్డి పేర్కొన్నారు. ఈసందర్భంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని పార్టీ కార్యాలయం లో పి తిక్కారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పత్తికొండ ఎమ్మెల్యే శ్యాంకుమార్, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మంత్రాలయం నుండి రాఘవేంద్రారెడ్డి, పార్టీ నాయకులు తుగ్గలి నాగేంద్ర, నాగరాజు యాదవ్, బత్తిన వెంకటరాముడు, కెవి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొని నారా లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయంగా వారు తండ్రిని మించిన తనయుడు కావాలని రానున్న రోజుల్లో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా భగవంతుని ప్రార్థించారు. గడిచిన ఐదు సంవత ్సరాల జగన్ రాక్షస పాలను అడ్డుకొని తెలుగుదేశం పార్టీ నాయకులకు,



కార్యకర్తలకు రక్షణకవచంగా మారి నేనున్నాంటూ భరోసా కలి ్పస్తు పార్టీ క్యాడర్‌న కాపాడిన యువ నాయకులు నారా లోకేష్ అని కొనియాడారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఎస్ అబ్బాస్, బి రామాంజనేయులు, పద్మలతారెడ్డి, స్వామిరెడ్డి, పార్టీ నాయకులు జె పుల్లయ్య, దాశెట్టి శ్రీను, కె నాగేంద్ర, ఎస్ నవీన్, కె మహేష్‌గౌడ్, జె తిరుపాల్‌బాబు, యస్‌కే బషీర్, నందిమధు, యల్లప్ప, అశోక్, నరసింహులు, కె చంద్రకాంత్, గున్నా మార్క్, సత్రం రామకృష్ణుడు, విజయలక్ష్మీ, లక్ష్మీరెడ్డి, భాస్కర్‌రెడ్డి, గణేష్, టివి శర్మ, తదితరులు పాల్గొన్నారు.